# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రకటన

***

**అమరావతి స్థిరమైన మౌలిక సదుపాయాలు మరియు సంస్థాగత అభివృద్ధి ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు మద్దతు:**

1. అమరావతి అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు నుండి సహాయం కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 08, 2016న ఆర్థిక వ్యవహారాలశాఖ(DEA)కు ప్రతిపాదనలు సమర్పించింది. అయితే, ప్రాజెక్ట్ ప్రతిపాదన కోసం చేసిన ఈ అభ్యర్థన, మే 25, 2017న ప్రతిపాదన పునరుద్ధరించబడిన తరవాత జూన్ 12, 2017న మాత్రమే నమోదు చేయబడింది.
2. ప్రపంచ బ్యాంకు మరియు ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు (AIIB) నుండి నిధుల కోసం రుణ ప్రతిపాదనను DEA క్లియర్ చేసింది. దీని తరవాత ప్రపంచ బ్యాంకు మరియు AIIB ఐదు ఉమ్మడి మిషన్లు మరియు అనేక వ్యక్తిగత మిషన్లను నిర్వహించాయి. ఈ ప్రాజెక్టుకు US$ 715 మిలియన్ (సుమారు రూ.5,000కోట్లు) వ్యయంతో అమరావతి స్థిరమైన మౌలిక సదుపాయాలు మరియ సంస్థాగత అభివృద్ధి ప్రాజెక్టు అని పేరు పెట్టారు. రుణ భాగాన్ని ప్రపంచ బ్యాంకు మరియు ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకుల మధ్య US$ 300 మిలియన్ (రూ.2,100కోట్లు) మరియు US$ 200 మిలియన్ (రూ.1500కోట్లు) పంచుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా US$ 215 మిలియన్ (రూ.1500కోట్లు).
3. ప్రాజెక్టు ఈ క్రింది భాగాలను కలిగి ఉంది.
   - సమగ్ర పట్టణ మౌలిక సదుపాయాలు మరియు సేవలు.
   - వాతావరణ – స్థితిస్థాపక మౌలిక సదుపాయాలు.
   - పౌరుల ప్రయోజన భాగస్వామ్యం.
   - సంస్థాగత మరియు ఆర్థిక అభివృద్ధి.

- ప్రాజెక్ట్ నిర్వాహణ మరియు అమలు మద్దతు.

4. ప్రాజెక్టు ఆమోదం లభిస్తుందన్న భావనతో అప్పటి ప్రభుత్వం ఈ క్రింది పనుల కోసం పది (10) కాంట్రాక్ట్ ప్యాకేజీలలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఈ క్రింది ప్రాజెక్ట్‌లను ప్రారంభించింది.
   - రూ.1872కోట్లు ప్రాజెక్ట్ విలువతో 92 కి.మీల 10రోడ్డు పనులు.
   - రూ.947కోట్లతో 48.3 కి.మీల కాలువలకు మరియు 0.56 TMCల సామర్థ్యంతో జలాశయాలకు వరద పనులు.
5. ప్రాజెక్ట్ ఆమోదం ఆలస్యం కావడంతో పై ప్రాజెక్ట్‌లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులతో చేపట్టారు. ఏడు రహదారుల పనులకు ఇచ్చిన కాంట్రాక్ట్‌లు రెట్రోయాక్టివ్ ఫైనాన్సింగ్ అర్హత లేదని, ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని ప్రపంచ బ్యాంకు సమాచారం ఇచ్చింది. ఇంకా, అనేక సాంకేతిక పనులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ప్రభుత్వం యొక్క అవగాహన లోపం మరియు అలసత్వ వైఖరికి ఇది స్పష్టమైన ప్రతిబింబంగా ఉంది.
6. పెద్ద సంఖ్యలో భూ యజమానులు, స్వచ్ఛంద సంస్థలు (NGO's) ప్రపంచ బ్యాంకు యొక్క జవాబుదారీ యంత్రాంగానికి (IAM) పలు విజ్ఞప్తులు చేశాయి. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో లోపాలోపాలను గురించి, ప్రాజెక్టు కారణంగా పర్యావరణ రంగంపైన, సామాజిక రంగంపైన ఆర్థిక రంగంపైన పడే పలు దుష్ప్రభావాలను గురించి వారు అర్జీలు సమర్పించారు.
7. ఈ ఆందోళనలను దృష్టిలో ఉంచుకొని 2017, సెప్టెంబర్ 13-16 తేదీలలో ప్రపంచ బ్యాంకు యొక్క IAM తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేసి అమరావతిని సందర్శించింది. ప్రాజెక్ట్ రూపకల్పన (డిజైన్) పర్యావరణ, సామాజిక, ఆర్థిక రంగాలపై ప్రాజెక్ట్ ప్రభావం అనే అంశాలను ఈ బృందం మదింపు చేసింది. 2017, సెప్టెంబర్ 27న ఈ బృందం తన తొలి నివేదికను సమర్పించింది. 2017, నవంబర్ 27న ఒకసారి, 2018, జూన్ 26న మరొకసారి ఈ బృందం తన నివేదికను తాజాగా రూపొందించింది. అంతిమంగా ఈ బృందం 2019, మార్చి 29న తుది నివేదికను సమర్పించింది.
8. ప్రాజెక్ట్ యాజమాన్యం, ప్రభావిత ప్రజలు, వినతిదారులు మధ్య పరస్పర విరుద్ధమైన సంఘర్షణాత్మక అంశాలు ఉన్నాయని ఈ తనిఖీ బృందం తన నివేదికలో పేర్కొంది.

జరగబోతాయని భావించిన నష్టాలు చాలా తీవ్ర స్వభావాన్ని కలిగినవని ప్రాజెక్టుతో ఇవి ముడిపడి ఉన్నాయని ఆ నివేదిక పేర్కొంది. దర్యాప్తు ద్వారానే ఈ అంశాలను నిర్థారించుకోగలమని ఆ నివేదికలో పేర్కొన్నారు. జరుగుతాయని భావిస్తున్న నష్టాలు, జీవనోపాధి పునరుద్ధరణకు చర్యలు చేపట్టకపోవడం, ప్రపంచ బ్యాంకుకు సంబంధించిన తప్పనిసరి పునరావాస విధానం మొదలైన అంశాలపై దర్యాప్తు నిర్వహించాలని ఆ బృందం సిఫారసు చేసింది.

9. ఈ బృందం నివేదిక కారణంగా, ప్రాజెక్ట్ ప్రతిపాదన సమర్పించి రెండు సంవత్సరాలకు పైగా కాలం గడిచినప్పటికీ ప్రపంచ బ్యాంకు బోర్డు ప్రాజెక్ట్ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోలేదు. జరిగిబోతాయని భావించి నష్టాలు, జీవనోపాధి పునరుద్ధణకు చర్యలు చేపట్టకపోవడం, బ్యాంకుకు సంబంధించిన తప్పనిసరి పునరావాస విధానం అంశాలపై దర్యాప్తు నిర్వహించాలన్న సిఫారసు ఆధారంగా భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ 2019, జూలై 1 నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వైఖరిని తెలియజేయాలని కోరింది. అమరావతి విషయంలో వివరణాత్మకమైన దర్యాప్తు జరుగుతున్న కారణంగా 2019, జూలై 31 వరకు గడువు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ప్రాజెక్ట్ ఆమోదానికి ముందస్తుగా దర్యాప్తును అనుమతించే విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున జూలై 15లోగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని తెలియజేయాలని భారత ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాల శాఖ పేర్కొంది. ప్రాజెక్ట్ ఆమోదానికి ముందు దర్యాప్తును అనుమతించడం ఇంతకు పూర్వం ఎప్పుడూ జరగలేదు. భారత ప్రపంచ బ్యాంకు సంబంధాల చరిత్రలో ఇంతకు పూర్వం ఇటువంటి సందర్భం తలెత్తలేదు. తదుపరి చర్యపై ఆర్థిక వ్యహారాల శాఖ సముచిత నిర్ణయ తీసుకోవచ్చునని తెలియజేస్తూ, 2019, జూలై 15న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, భారత ప్రభుత్వానికి తెలియజేసింది.

10. అమరావతి ప్రాజెక్టును విరమించుకోమని 2019, జూలై 16న భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రపంచ బ్యాంక్‌కు తెలియజేసింది. స్వీయ మదింపు ఆధారంగానే భారత ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తెలియజేసింది. ఆర్థిక వ్యవహారాల శాఖ చేసిన ఈ ప్రతిపాదనను ప్రపంచ బ్యాంకు అంగీకరించినట్లుగా కూడా తెలిసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కోసం

వచ్చే అదనపు ప్రతిపాదనలకు మద్దతు ఇచ్చేందుకు తాము సుముఖంగా ఉన్నామని కూడా ప్రపంచ బ్యాంక్ తెలియజేసింది.

11. నూతన రాజధానిని నగర అభివృద్ధి నమూనావల్ల కలిగే ప్రతికూల, పర్యావరణ, సామాజిక, ఆర్థిక ప్రభావాలను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిదని అన్ని విధాలుగా స్పష్టంగా తెలుస్తోంది. గత ప్రభుత్వ చర్యలు భారతదేశాన్ని ఇరకాటంలోకి నెట్టాయి. ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టును ఆమోదించక పూర్వమే, ఆ బ్యాంకు స్వతంత్ర బృందం దర్యాప్తు చేయాలని సిఫారసు చేయడం ఇదే తొలిసారి.

12. మన ప్రభుత్వ సుపరిపాలన ఎజెండా మరియు అభివృద్ధి పని విధానంతో ప్రభావితమైన ప్రపంచ బ్యాంకు కొత్తగా ఆరోగ్య రంగానికి 328 మిలియన్ డాలర్ల సహాయాన్ని మంజూరు చేసింది. ఈ ఒప్పందం 2019 జూన్ 27 న కుదిరింది. ప్రపంచ బ్యాంక్ ప్రభుత్వ వ్యూహాలు, విధానాలు, కార్యక్రమాలు, నవరత్నాల పథక విధానాలు ప్రపంచ బ్యాంక్ యొక్క అభివృద్ధి ప్రాధాన్యాలతో పరిపూర్ణ అనురూప్యతతో ఉన్నాయని మౌఖికంగా పేర్కొంది. తదనుగుణంగా, ప్రపంచ బ్యాంక్ తన మానవాభివృద్ధి ఎజెండాలో పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి తన సహాయాన్ని పెంచుతోందని హామీ ఇచ్చింది. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఇతర ప్రాజెక్టులకు, ఆర్థిక సహాయం అందిస్తానని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. ఆంధ్రప్రదేశ్ కోసం మానవ అభివృద్ధి వేదికను ఏర్పాటు చేయడానికి కూడా ప్రపంచ బ్యాంక్ తన ఆసక్తిని వ్యక్తం చేసింది.

(బుగ్గన రాజేంద్రనాథ్)
ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి